జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 14 | మార్చి | 2026 ◆ పేజీలు : 9



# పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి 13: ప్రజాజ్యోతి** నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలను రాయాలని కోరారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ముందుగానే చేరుకుని, నిబంధనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.




- సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల సరఫరా వ్యవహారంపై ఆరోపణలు
- కలెక్టర్ జోక్యం కోరుతున్న సరఫరాదారులు
- పాత గుత్తేదారులను తొలగించి కొత్త వారికి అవకాశం ఇచ్చారన్న విమర్శలు
- సరఫరా పరిమాణం, రేట్లపై స్పష్టత కోరుతున్న సరఫరాదారులు
- విద్యార్థుల పోషకాహారంపై ప్రభావం ఉంటుందనే ఆందోళన

# గురుకుల హాస్టళ్ల చికెన్-మటన్ టెండర్లపై వివాదం

2 లో..

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని వివిధ సంక్షేమ శాఖలకు చెందిన గురుకుల హాస్టళ్లలో చికెన్, మటన్ సరఫరా వ్యవహారం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా సోషల్ వెల్ఫేర్ శాఖ పరిధిలోని హాస్టళ్లలో సరఫరా బాధ్యతల కేటాయింపుపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా సరఫరా నిర్వహిస్తున్న కొందరు గుత్తేదారులను తొలగించి కొత్త వ్యక్తులకు అవకాశం కల్పించారని సరఫరాదారులు ఆరోపిస్తున్నారు.

# గ్యాస్ సరఫరాపై అపోహలు నమ్మవద్దు

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు
- అధికారులకు ఆదేశాలు



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి:13 ప్రజాజ్యోతి** అమెరికా–ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో ఎల్‌పీజీ గ్యాస్ కొరత ఏర్పడిందని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాపై ప్రజల్లో గందరగోళం సృష్టించేలా జరుగుతున్న తప్పుడు ప్రచారాలను అధికార యంత్రాంగం సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన ఆదేశించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా పరిస్థితిపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

మిగతా 2 లో...

# పదవ తరగతి పరీక్షల సమయంలో విషాదం

- శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి ఉరి వేసుకుని మృతి



**కొత్తగూడెం, మార్చి 13 ( ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లి మండలంలో పదవ తరగతి పరీక్షల సమయంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థి మన స్థాపానికి గురై ఇంట్లో

మిగతా 2 లో...

- పూజకు వినియోగించిన పుష్పాలతో అగర్ బత్తిల తయారీ
- జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఖైదీల చేతుల మీదుగా వినూత్న ఉత్పత్తి
- రసాయనాలకు తావులేకుండా సహజ సువాసనతో ప్రత్యేక తయారీ
- మార్కెట్ ధరల కంటే తక్కువకు భక్తులకు అందుబాటు
- పర్యావరణ పరిరక్షణతో పాటు ఖైదీలకు ఉపాధి అవకాశాలు

# భద్రగిరి పూలకు... కొత్త పరిమళం

పూజల అనంతరం ఆలయాల్లో తొలగించే పుష్పాలు సాధారణంగా వ్యర్థంగా మారిపోతాయి. అయితే భద్రగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో భక్తి పరిమళం నింపిన ఆ పుష్పాలకు ఇప్పుడు కొత్త జీవం లభిస్తోంది. జైళ్ల శాఖ వినూత్న ఆలోచనతో, ఖైదీల చేతుల మీదుగా ఆ పూలే అగర్బత్తీలు గా మారి భక్తుల గృహాల్లో పరిమళం వెదజల్లుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ, ఖైదీల పునరావాసం, భక్తులకు తక్కువ ధరలో నాణ్యమైన ఉత్పత్తి ఈ మూడు లక్ష్యాలను ఒకే కార్యక్రమంలో సాధించేందుకు చేపట్టిన ఈ ప్రయత్నం భద్రాద్రి జిల్లాలో విశేష ఆకర్షణగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలం సబ్ జైలులో తయారవుతున్న అగర్బత్తీలపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం.

5 లో..




- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

# గ్యాస్ సరఫరాపై అపోహలు నమ్మవద్దు




(మొదటి పేజీ తరువాయి...)

రాష్ట్రంలో గృహ వినియోగదారులకు సరిపడా ఎల్‌పీజీ గ్యాస్ అందుబాటులో ఉందని, బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా కొరత లేదని తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాల వల్లే ప్రజల్లో గందరగోళం నెలకొన్నదని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అపోహలకు లోనై అవసరానికి మించి గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 810 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్‌పీజీ కనెక్షన్లు ఉండగా, రోజువారీగా సుమారు 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతోందని వివరించారు. గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అపోహలను అడ్డుపెట్టుకుని గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, మళ్లించడం, బ్లాక్ మార్కెట్‌కు పాల్పడడం వంటి చర్యలకు ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని మంత్రి హెచ్చరించారు. ఇప్పటి వరకు ఇటువంటి అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదే విధంగా కొనసాగితే మరింత కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లకు ఆదేశించారు, రాష్ట్రంలో గ్యాస్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హై లెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకొకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకొకసారి గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. అపోహలు నమ్మకుండా ప్రభుత్వం గ్యాస్ సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామని తెలిపారు. గ్యాస్ కొరతపై ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, అక్రమ నిల్వలు లేదా బ్లాక్ మార్కెట్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణతో తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల సమయంలో విషాదం

(మొదటి పేజీ తరువాయి...)

ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన కలకలం రేపింది. మృతుడు నితీష్ అప్పం (16) గా గుర్తించారు. కొత్తగూడెం అశోక్ నగర్ మామిడి తోట ప్రాంతంలో నివాసం ఉంటున్నాడు. బాలుడి తల్లి మౌనిక టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నట్లు సమాచారం. ఈ కుటుంబం టేకులపల్లి మండలం కోయగూడెం ప్రాంతానికి చెందినదిగా తెలిసింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం పాఠశాలలో ఉపాధ్యాయుల వైఖరి కారణంగా బాలుడు తీవ్ర మనస్థాపానికి గురయ్యాడని తెలిపారు. గత మూడు నెలలుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది నుంచి వేధింపులు ఎదుర్కొంటున్నాడని తోటి విద్యార్థులు కూడా ఆరోపిస్తున్నారు. అదే విధంగా శ్రీ చైతన్య పాఠశాలలో కె1, కె2 బ్రాంచులుగా విద్యార్థులను విభజించి తేడాలు చూపుతూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మనస్థాపానికి గురైన నితీష్ ఇంట్లోనే ఉరి వేసుకుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




- సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల సరఫరా వ్యవహారంపై ఆరోపణలు
- కలెక్టర్ జోక్యం కోరుతున్న సరఫరాదారులు
- పాత గుత్తేదారులను తొలగించి కొత్త వారికి అవకాశం ఇచ్చారన్న విమర్శలు
- సరఫరా పరిమాణం, రేట్లపై స్పష్టత కోరుతున్న సరఫరాదారులు
- విద్యార్థుల పోషకాహారంపై ప్రభావం ఉంటుందనే ఆందోళన

# గురుకుల హాస్టళ్ల చికెన్-మటన్ టెండర్లపై వివాదం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని వివిధ సంక్షేమ శాఖలకు చెందిన గురుకుల హాస్టళ్లలో చికెన్, మటన్ సరఫరా వ్యవహారం ప్రస్తుతం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా సోషల్ వెల్ఫేర్ శాఖ పరిధిలోని హాస్టళ్లలో సరఫరా బాధ్యతల కేటాయింపుపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా సరఫరా నిర్వహిస్తున్న కొందరు గుత్తేదారులను తొలగించి కొత్త వ్యక్తులకు అవకాశం కల్పించారని సరఫరాదారులు ఆరోపిస్తున్నారు.**

ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరుతున్నారు.జిల్లాలోని కస్తూరిబా బాలికల పాఠశాలలు, బీసీ సంక్షేమ, సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖలకు చెందిన గురుకుల హాస్టళ్లలో వేలాది మంది విద్యార్థులు నివసిస్తూ విద్యను అభ్యసిస్తున్నారు.

విద్యార్థులకు సమతుల ఆహారం అందించే భాగంగా నెలలో నాలుగు సార్లు చికెన్ లేదా రెండు సార్లు మటన్ వడ్డించడం జరుగుతోంది. ఈ సరఫరా కోసం ప్రతి సంవత్సరం టెండర్ ప్రక్రియ నిర్వహించి గుత్తేదారులను ఎంపిక చేస్తారు.

### ››› నాలుగేళ్లుగా సరఫరా చేస్తున్న గుత్తేదారులు

జిల్లాలోని పలు గురుకుల హాస్టళ్లకు గత నాలుగు సంవత్సరాలుగా కొందరు గుత్తేదారులు చికెన్, మటన్ సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ టెండర్‌లో నిర్ణయించిన పేపర్ రేటుకంటే సుమారు రూ.40 వరకు తక్కువ ధరకు సరఫరా చేస్తూ విద్యార్థులకు ఆహారం అందించామని వారు చెబుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా నాణ్యమైన మాంసాహారం అందించేందుకు కొంత నష్టాన్ని కూడా భరిస్తూ సరఫరా కొనసాగించినట్లు వారు పేర్కొంటున్నారు.

గతంలో సరఫరా విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, సమయానికి సరుకును అందిస్తూ నాణ్యత విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకున్నామని సరఫరాదారులు చెబుతున్నారు. హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల ఆహారంలో ఎటువంటి లోపాలు లేకుండా సరఫరా నిర్వహించామని వారు తెలిపారు.

### ››› మార్కెట్ ధరల పెరుగుదలతో ఇబ్బందులు

ఇటీవల కాలంలో మార్కెట్‌లో చికెన్, మటన్ ధరలు గణనీయంగా పెరగడంతో పాత రేట్లకు సరఫరా కొనసాగించడం కష్టంగా మారిందని సరఫరాదారులు చెబుతున్నారు. మాంసాహార పదార్థాల ధరలతో పాటు రవాణా ఖర్చులు, కార్మిక వ్యయాలు, ఇంధన ధరలు కూడా పెరగడంతో తమపై ఆర్థిక భారం పెరిగిందని వారు పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో తమ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. పాత రేట్లతో సరఫరా కొనసాగించడం సాధ్యం కాదని తెలియజేస్తూ రేట్లలో కొంత సవరణ చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.

### ››› జాయింట్ కలెక్టర్ ఆదేశాలు

సరఫరాదారుల విన్నపాన్ని పరిశీలించిన టెండర్ కమిటీ చైర్మన్ అయిన జాయింట్ కలెక్టర్ సమస్యపై స్పందించినట్లు తెలుస్తోంది. పేపర్ రేటుకంటే రూ.5 తక్కువగా రేటు నిర్ణయిస్తూ నోట్ ఫైల్ సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు సమాచారం.

ఆ మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నోట్ ఫైల్ సమర్పించగా కొత్త రేట్లను జాయింట్ కలెక్టర్ ఆమోదించినట్లు తెలుస్తోంది.

### ››› సోషల్ వెల్ఫేర్ శాఖలో భిన్న పరిస్థితి

అయితే సోషల్ వెల్ఫేర్ శాఖ పరిధిలోని హాస్టళ్లలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని సరఫరాదారులు ఆరోపిస్తున్నారు. పాత గుత్తేదారులను కొనసాగించకుండా కొత్త వ్యక్తులకు సరఫరా బాధ్యతలు అప్పగించారని వారు పేర్కొంటున్నారు. ఇతర సంక్షేమ శాఖలైన కస్తూరిబా, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో పాత గుత్తేదారులే సరఫరా కొనసాగిస్తున్నట్లు సమాచారం. కానీ సోషల్ వెల్ఫేర్ శాఖలో మాత్రం ఈ విధంగా మార్పులు చేయడం అనుమానాలకు తావిస్తున్నదని సరఫరాదారులు అంటున్నారు.

### ››› సరఫరా పరిమాణంపై సందేహాలు

గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు ఎంత మోతాదులో చికెన్, మటన్ సరఫరా చేయాలి, ప్రస్తుతం ఎంత మోతాదులో సరఫరా జరుగుతోంది అనే అంశాలపై కూడా కొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. సరఫరా ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని వారు కోరుతున్నారు.విద్యార్థుల పోషకాహారం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని సామాజిక వర్గాలు కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

### ››› విచారణకు డిమాండ్

ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని సరఫరాదారులు డిమాండ్ చేస్తున్నారు. టెండర్ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు జరిగి ఉంటే వాటిని బయట పెట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

### ››› కలెక్టర్ జోక్యం కోరుతున్న సరఫరాదారులు

జిల్లాలోని గురుకుల హాస్టళ్లలో వేలాది మంది విద్యార్థులు నివసిస్తూ చదువుకుంటున్నందున వారికి నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని సరఫరాదారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వయంగా ఈ వ్యవహారంపై దృష్టి సారించి సోషల్ వెల్ఫేర్ శాఖలో పాత వారిని కాదని కొత్త వారికీ ఎలా ఇచ్చారో సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరుతున్నారు.

టెండర్ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ నిజాయితీగా పనిచేసిన గుత్తేదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే మొత్తం సరఫరా వ్యవస్థను పునఃపరిశీలించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా స్థాయిలో విచారణ జరిగితే ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని వారు భావిస్తున్నారు

# శ్రీరామనవమికి సిద్ధమవుతున్న 'భద్రగిరి మార్ట్'

- గిరి బజార్‌కు ఆధునిక రూపం... గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడమే లక్ష్యం
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్





**భద్రాచలం, మార్చి 13,ప్రజాజ్యోతి :** సహజసిద్ధమైన గిరిజన ఉత్పత్తులు, వాటి పోషక విలువలు మరియు ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రస్తుతం ఉన్న గిరి బజార్‌ను 'భద్రగిరి మార్ట్'గా రూపకల్పన చేస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఈ నెల శ్రీరామనవమి పండుగ సందర్భంగా భద్రగిరి మార్ట్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నందున సంబంధిత అధికారులు తమకు అప్పగించిన పనులను సోమవారం నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో త్వరలో ప్రారంభించబోయే భద్రగిరి మార్ట్‌కు అవసరమైన నిత్యావసర వస్తువుల సేకరణపై నియమితులైన అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ అధికారుల వారీగా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల సహజ ఉత్పత్తులు, అలాగే గిరిజన రైతుల నుంచి సేకరించాల్సిన బియ్యం, పప్పు ధాన్యాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.భద్రగిరి మార్ట్‌లో విక్రయానికి ఉంచే ప్రతి ఉత్పత్తి నాణ్యమైనదిగా, మన్నికైనదిగా ఉండాలని ప్రాజెక్టు అధికారి సూచించారు. ముఖ్యంగా తేనె, మిల్లెట్ బిస్కెట్లు, పప్పు ధాన్యాలు, వివిధ రకాల బియ్యం, గృహావసరాలకు ఉపయోగపడే ఇతర సరుకులు అన్నీ ఆర్గానిక్ పద్ధతుల్లో తయారైనవే ఉండాలని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే గిరిజన ఉత్పత్తులు, అడవి ఫలాలు ప్రజల్లో ప్రాచుర్యం పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భద్రగిరి మార్ట్‌కు వచ్చే వినియోగదారులు సంతృప్తి చెందే విధంగా ఉత్పత్తుల నాణ్యతను కాపాడాల్సిన బాధ్యత అందరిదని ఆయన పేర్కొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన ఆయన, భద్రాచలంలో ప్రారంభించబోయే భద్రగిరి మార్ట్‌కు వ్యవసాయ శాఖ సహకారం తప్పనిసరిగా అవసరమని తెలిపారు. గిరిజన రైతులు సేంద్రియ ఎరువులతో పండించే వివిధ రకాల పంటలు మధ్య దళారుల పాలవకుండా నేరుగా భద్రగిరి మార్ట్‌కు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే డైరీ ఫారమ్‌ల నుంచి లభించే ఆవు నెయ్యి, గేదె నెయ్యి, నాటు కోడిగుడ్లు వంటి నాణ్యమైన ఉత్పత్తులను కూడా మార్ట్‌లో విక్రయానికి అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం నాటికి ఐటీడీఏ ఉద్యానవన అధికారికి అందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.గిరిజన స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు రైతులకు ఆర్థికంగా చేయూత అందించాలనే లక్ష్యంతో భద్రగిరి మార్ట్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, వ్యవసాయ అధికారి సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏసీఎంవో రమేష్, పీవీటీజీ అధికారి గనియ, డీఎంజీసీ సమ్మయ్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- మందుల నిల్వలు ఓపీ సేవలు పరిశుభ్రతపై సమీక్ష

**కొత్తగూడెం, మార్చి 13 ( ప్రజాజ్యోతి ) :** కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించి మందుల స్టాక్‌ను తనిఖీ చేశారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను పరిశీలిస్తూ గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అవుట్ పేషంట్ (ఓపీ) విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే ఓపీ రోగుల సంఖ్యపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. క్యూ లైన్లో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, ఆర్‌సిఓ డాక్టర్ చైతన్య మరియు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.





## పదో తరగతి పరీక్షలను ధైర్యంగా రాయాలి

- గిరిజన విద్యార్థులకు ఐటీడీఏ పీఓ బి. రాహుల్ శుభాకాంక్షలు



**భద్రాచలం,మార్చి 13, ప్రజాజ్యోతి :** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి గిరిజన విద్యార్థులు ఎటువంటి భయాందోళనలు లేకుండా ధైర్యంగా, ఏకాగ్రతతో పబ్లిక్ పరీక్షలు రాయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. శనివారం నుంచి ప్రారంభమవుతున్న పదో తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయనున్న ముఖ్యమైన దశ అని పేర్కొంటూ, ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. ప్రణాళికబద్ధంగా చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు 56, వసతి గృహాలు 21, గురుకులాలు 12, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు 3 కలిపి మొత్తం 92 విద్యాసంస్థల్లో 3,628 మంది గిరిజన విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఇందులో 1,689 మంది బాలురు, 1,939 మంది బాలికలు ఉన్నారు.విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేర్చేందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగు నీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యం, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సూచించారు.విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా పరీక్షలు రాసి నూరు శాతం ఫలితాలు సాధించి భద్రాచలం ఐటీడీఏకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

## 10 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- 7 పరీక్ష కేంద్రాలలో 1201 మంది విద్యార్థులు
- 70 మందికి పైగా సిబ్బంది
- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ
- నేటి నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం



**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి:** రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు ఇల్లందులో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఇల్లందులో ఏడు పరీక్షా కేంద్రాలలో 1201 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్, మంచినీరు, మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. పదవ తరగతి పరీక్షలకు సుమారుగా 70 మందికి పైగా సిబ్బందిని నియమించారు. పరీక్షా కేంద్రాలను శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి ఉమాశంకర్ పరిశీలించారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్ష లు రాయాలని ఎంఈఓ సూచించారు. పరీక్ష కేంద్రానికి సమయాన్ని కంటే ముందుగానే చేరుకోవాలని, హాల్ టికెట్, పెన్నులను వెంట తెచ్చుకోవాలన్నారు.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందన

- చెత్త సేకరణ ట్రాక్టర్‌కు సౌండ్ సిస్టం ఏర్పాటు




**అన్నపురెడ్డిపల్లి, మార్చి 13, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి గ్రామంలో చెత్త సేకరణ ట్రాక్టర్‌కు సౌండ్ సిస్టం లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల ప్రచురితమైన ప్రజా జ్యోతి కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది వెంటనే చర్యలు తీసుకుని చెత్త సేకరణ ట్రాక్టర్‌కు సౌండ్ సిస్టంను ఏర్పాటు చేశారు.గ్రామంలో ప్రతి రోజు చెత్త సేకరణ సమయంలో ప్రజలకు ముందుగా సమాచారం చేరే విధంగా ట్రాక్టర్‌లో సౌండ్ సిస్టం అమర్చారు. దీంతో ట్రాక్టర్ గ్రామంలో తిరిగే సమయంలో ప్రజలకు సమాచారం చేరి తడి, పొడి చెత్తను వేరు చేసి అందించేందుకు వీలు కలుగుతోంది.ప్రజా జ్యోతి పత్రికలో వచ్చిన కథనం అనంతరం అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించడంతో గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై చెత్త సేకరణ కార్యక్రమం సక్రమంగా కొనసాగుతుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ

- చేతన ఫౌండేషన్ సహకారంతో కార్యక్రమం



**కొత్తగూడెం, మార్చి 13 ( ప్రజాజ్యోతి ) :** విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సామాజిక వేత్త బానోత్ శ్రీను సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లపాడు తండ గ్రామ పంచాయతీ పరిధిలోని బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల లో చదువుతున్న 10వ తరగతి 49 మంది విద్యార్థులకు చేతన ఫౌండేషన్ సహకారంతో బానోత్ శ్రీను ఆధ్వర్యంలో పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ చేతుల మీదుగా విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లు అందజేశారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని బానోత్ శ్రీను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు లాకావత్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఇతరులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకారం అందించిన చేతన ఫౌండేషన్‌కు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## ఏజెన్సీలో కిడ్నీ వైద్య సేవలు అభినందనీయం



**భద్రాచలం,మార్చి 13,ప్రజాజ్యోతి :**ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అత్యాధునిక కిడ్నీ వైద్య సేవలు అందించడం అభినందనీయమని ప్రముఖ సంఘ సేవకులు గాదే మాధవరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా శుక్రవారం దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిడ్నీ వైద్య నిపుణురాలు డాక్టర్ గీతా పావనిను సత్కరించారు.ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో కిడ్నీ సంబంధిత సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో భద్రాచలం కేంద్రంగా సూర్య హాస్పిటల్‌లో ఆధునిక వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. హైదరాబాద్, విజయవాడ, ఖమ్మం వంటి పెద్ద నగరాల్లో ఆసుపత్రులు ప్రారంభించే అవకాశాలు ఉన్నప్పటికీ, ఏజెన్సీ ప్రాంత ప్రజలపై ఉన్న మక్కువతో భద్రాచలంలో కిడ్నీ ప్రత్యేక వైద్య సేవలు అందించడం ఆదర్శమని తెలిపారు.అనంతరం దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సమీపంలోనే కిడ్నీ దినోత్సవం రావడం సందర్భంగా ఈ ప్రాంతంలో సేవలందిస్తున్న మహిళా వైద్య నిపుణురాలు డాక్టర్ గీతా పావనిని సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు స్రవంతి, సరిత, లత, గీత తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలంలో పి.ఆర్, ఏ ఈ డిప్యూటీ కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

- ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- పలు కార్యక్రమాల్లో పాల్గొన్న పి ఆర్, ఏఈ డిప్యూటీ కమిషనర్ విద్యాలత




**టేకులపల్లి,మార్చి13,ప్రజాజ్యోతి:** మండలంలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా లచ్చగూడెం గ్రామం పంచాయతీ పరిధిలోని గడ్డి చెరువు కట్టమీద ఉపాధి హామీ పనుల్లో భాగంగాఎత్తిపోతల కార్యక్రమును హైదరాబాద్ పిఆర్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్ లో డ్రైన్ ఎండ్ సోక్ నిర్మాణమును పిఆర్ డిప్యూటీ కమిషనర్ విద్యాలత,గ్రామ సర్పంచ్ పూల్ బంతితో కలిసి ప్రారంభించారు.అనంతరం రైతు వేదికలో వార్డ్ నెంబర్లకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారికి పలు సూచనలు చేసి,సర్టిఫికెట్లను అందజేశారు.అలాగే మల్టీపర్పస్ వర్కర్లను కాలవలతో సన్మానించారు. ఈ కార్యక్రమాలు అన్ని ముగించుకున్న తర్వాత మండల పరిషత్ కార్యాలయంలోని అజోల్లా ఫిట్ ను,నర్సరీని పరిశీలించారు. హైదరాబాద్ పిఆర్ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూమండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టి సమర్థవంతంగా అమలు చేయాలనిఆమె తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అశ్రద్ధ వహించకూడదని ఆమె తెలిపారు.ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా, ప్రజా ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన, సీఈవో బి నాగలక్ష్మి , డిప్యూటీ సీఈవో చంద్రశేఖర్, డిఎల్‌ఓపి ప్రభాకర్, ఎంపీడీవో మల్లీశ్వరి, ఎంపీ ఓ గాంధీ, ఎస్బిఎం కన్సల్టెంట్ రేవతి, ఏ ఈ, పిఆర్ నవీన్, ఏపీఓ శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, సర్పంచులు వై వెంకటేశ్వర్లు, పూల్ బంతి, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పబ్లిక్ స్థలంపై మళ్లీ కబ్జా ప్రయత్నాలు...?

- భూమి రక్షణ ఫెన్సింగ్ దిమ్మెలు తొలగింపు పై అనుమానాలు
- కొత్తగూడెం కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త







**కొత్తగూడెం, మార్చి 13 ( ప్రజాజ్యోతి ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కూలీ లైన్ బస్తీ ప్రాంతంలో ఉన్న పబ్లిక్ లెట్రిన్ స్థలం మళ్లీ కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ వినియోగదారుల సమాచార హక్కుల చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు జూలూరి రఘుమా చారి తెలిపారు. ఈ విషయమై శుక్రవారం కొత్తగూడెం కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీగా ఉన్న సమయంలో కొంతమంది ప్రజా ప్రతినిధుల ముసుగులో కూలీ లైన్ బస్తీ రైతుబజార్ దిగువన అగర్వాల్ ఇల్లు నెం.5-9-77 వెనకాల ఉన్న పబ్లిక్ లెట్రిన్ స్థలాన్ని 2023లో కబ్జా చేయడానికి ప్రయత్నాలు జరిగినట్లు ఆయన తెలిపారు. ఆ సమయంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఘటన స్థలానికి రప్పించి మున్సిపల్ బుల్డోజర్‌తో అక్రమ నిర్మాణాలను తొలగింపజేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. అనంతరం ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకున్నారని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో ఆ ఫెన్సింగ్‌కు ఏర్పాటు చేసిన దిమ్మెలు, ముళ్ల తీగల కంచెను కొంతమంది వ్యక్తులు మెల్లమెల్లగా తొలగించడంతో మళ్లీ కబ్జా ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానం వ్యక్తమవుతోందన్నారు. ఈ విషయంపై కమిషనర్‌ను కలవడానికి వెళ్లగా వారు అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్‌కు ఫిర్యాదు పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

**భూమి కబ్జా జరగకుండా కాపాడాలి : జూలూరి రఘుమా చారి**

ప్రజలకు ఉపయోగపడే పబ్లిక్ స్థలాన్ని కబ్జా చేయడానికి కొందరు మళ్లీ ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. అధికారులు వెంటనే విచారణ చేసి ఫెన్సింగ్ తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆ స్థలాన్ని మళ్లీ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి శాశ్వతంగా రక్షించాలి అని జూలూరి రఘుమా చారి కోరారు. ఈ విషయమై కొత్తగూడెం తహసీల్దార్ కి సమాచారం అందించనప్పటికి రెవెన్యూ శాఖ అధికారులు స్పందించలేదని తెలిపారు. అట్టి స్థలం ప్రభుత్వ భూమి గా పంచనామా చేసి అప్పటి మున్సిపాలిటీ నేటి కొత్తగూడెం కార్పొరేషన్ కి అప్పగించినట్లు తెలిపారని అన్నారు. ఆ స్థలం కబ్జాకి గురైతే నాకు ఎటువంటి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించారాని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే పబ్లిక్ స్థలాన్ని కాపాడాలని అధికారులను అయన కోరారు. ఈ విషయం పై జిల్లా ఉన్నత అధికారులను సంప్రదించి భూమి పై పిర్యాదు చెసేందుకు సన్నాహాలు చేస్తునట్లు పేర్కొన్నారు.

## అంగన్వాడీ, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



**కొత్తగూడెం, మార్చి 13 ( ప్రజాజ్యోతి ):**అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు మరియు ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని అదేవిదంగా పెండింగ్‌లో ఉన్న పారితోషికాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావుకు వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశా వర్కర్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పేద ప్రజలకు సేవలు అందిస్తున్నప్పటికీ తగిన వేతనాలు, సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న రెండు నెలల పారితోషికాలను వెంటనే చెల్లించాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు స్పందిస్తూ వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి

**టేకులపల్లి,మార్చి13,ప్రజాజ్యోతి:**సామాన్యులకు అర్థమయ్యే రీతిలో,అచ్చ తెలుగు నుడికారంతో రామాయణాన్ని రచించి ప్రజలకు అందజేసిన కవయిత్రి మొల్లమాంబ గొప్ప దార్శనికురాలని మండల శాలివాహన సంఘం అధ్యక్షులు ఫోరండ్ల రామ నరసయ్య వ్యాఖ్యానించారు.టేకులపల్లి మండల శాలివాహన సంఘం అధ్యక్షులు ఫోరండ్ల రామ నరసయ్య ఆధ్వర్యంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రామాయణాన్ని సరళంగా రచించి శ్రీకృష్ణదేవరాయల మన్ననలు పొందిన కవయిత్రి మొల్ల జీవితం అందరికీ ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో పోరండ్ల వెంకటేశ్వర్లు,పోరండ్ల రమేష్, బత్తుల వెంకటేశ్వర్లు అలువాల శ్రీనివాసు ఆమెడ వెంకన్న ఆమెడ నాగభూషణం అలవాల వెంకటేశ్వర్లు సేద్యం నాగేశ్వరరావు, గుడిమెట్ల శ్రీనివాసు మోతుగంటి సైదులు ఆమెడ రమేషు ,అలవాల అశోక్, ఆమెడ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## వైద్య బృందమే శ్రామికులైన వేళ

- పరిశుభ్రతే ఆరోగ్యానికి రక్ష : డాక్టర్ సంకీర్తన





**అశ్వాపురం, మార్చి 13, ప్రజాజ్యోతి:**భద్రాద్రి కొత్తగూడెం అశ్వాపురం మండలం కేంద్రం లో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్,మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సంకీర్తన, వైద్య అధికారి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కలిసి ఆసుపత్రి ఆవరణను శుభ్రపరిచారు. పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించి, మొక్కల చుట్టూ మట్టి సర్దడం, చెత్త కుప్పలను తొలగించడం వంటి పనులు చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దే శంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని తెలిపారు. ఇంటి చుట్టూ చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలని, తాగునీటిని పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురికాకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులు తర చూ కడుక్కోవడం, పోషకాహారం తీసుకోవడం అవసరమని వివరించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్ పి లు, ఏ. ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొని శ్రమదానం లో భాగస్వాములయ్యారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని వైద్య అధికారులు కోరారు.

పూజల అనంతరం ఆలయాల్లో తొలగించే పుష్పాలు సాధారణంగా వ్యర్థంగా మారిపోతాయి. అయితే భద్రగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో భక్తి పరిమళం నింపిన ఆ పుష్పాలకు ఇప్పుడు కొత్త జీవం లభిస్తోంది. జైళ్ల శాఖ వినూత్న ఆలోచనతో, ఖైదీల చేతుల మీదుగా ఆ పూలే అగర్బత్తీలు గా మారి భక్తుల గృహాల్లో పరిమళం వెదజల్లుతున్నాయి. పర్యావరణ పరిరక్షణ, ఖైదీల పునరావాసం, భక్తులకు తక్కువ ధరలో నాణ్యమైన ఉత్పత్తి ఈ మూడు లక్ష్యాలను ఒకే కార్యక్రమంలో సాధించేందుకు చేపట్టిన ఈ ప్రయత్నం భద్రాద్రి జిల్లాలో విశేష ఆకర్షణగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలం సబ్ జైలులో తయారవుతున్న అగర్బత్తీలపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

# భద్రగిరి పూలకు... కొత్త పరిమళం

- పూజకు వినియోగించిన పుష్పాలతో అగర్ బత్తిల తయారీ
- జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఖైదీల చేతుల మీదుగా వినూత్న ఉత్పత్తి
- రసాయనాలకు తావులేకుండా సహజ సువాసనతో ప్రత్యేక తయారీ
- మార్కెట్ ధరల కంటే తక్కువకు భక్తులకు అందుబాటు
- పర్యావరణ పరిరక్షణతో పాటు ఖైదీలకు ఉపాధి అవకాశాలు








పూజల అనంతరం ఆలయాల్లో తొలగించే పుష్పాలకు ఇప్పుడు కొత్త అర్థం దొరుకుతోంది. భద్రగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పూజలకు వినియోగించిన పూలే ఇప్పుడు అగర్బత్తీలుగా మారి భక్తి పరిమళాన్ని వెదజల్లుతున్నాయి. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో భద్రాచలం సబ్ జైలులో ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమం ఒకవైపు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుండగా, మరోవైపు ఖైదీలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంటోంది. ఆలయాల్లో వాడిన పుష్పాలను వృథా కాకుండా సద్వినియోగం చేయాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### ››› డీజీపీ ఆలోచనతో కార్యరూపం

ఖైదీలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి పునరావాసానికి దోహదపడాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమం రాష్ట్ర డీజీపీ సౌమ్యా మిశ్రా ఆలోచనగా రూపుదిద్దుకుంది. ఆ ఆలోచనను కార్యరూపంలోకి తీసుకురావడంలో వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్ ఆధ్వర్యం, భద్రాచలం సబ్ జైలు సూపరింటెండెంట్ ఉపేంద్ర చొరవ కీలకంగా నిలిచాయి. ఆలయాల్లో పూజల అనంతరం తొలగించే పుష్పాలను సద్వినియోగం చేస్తూ, అదే సమయంలో ఖైదీలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వం, స్థానిక సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమం ప్రస్తుతం ఉత్పత్తి దిశగా ముందడుగు వేస్తూ ఖైదీలకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది.

### ››› కరీంనగర్‌లో శిక్షణ

అగరృత్తీల తయారీపై నైపుణ్యం సాధించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జైలుకు పంపించారు. అక్కడ శిక్షణ పొందిన సిబ్బంది నేర్చుకున్న విధానాలను భద్రాచలం సబ్ జైలులో అమలు చేస్తూ అగర్బత్తీల తయారీ ప్రక్రియను ప్రారంభించారు.

### ››› రసాయనాలు లేకుండా తయారీ

ఆలయంలో సేకరించిన పూలను ముందుగా ఎండబెట్టి వాటిని పొడిగా తయారు చేస్తారు. అనంతరం ఆ పొడిలో సుగంధ ద్రవ్యాలు కలిపి అగరృత్తీలు తయారు చేస్తున్నారు. ఎలాంటి రసాయనాలు ఉపయోగించకుండా పూర్తిగా సహజ పద్ధతిలో తయారవుతున్న ఈ అగర్బత్తీలు ప్రత్యేక సువాసనతో ఆకట్టుకుంటున్నాయి.

### ››› మూడు రకాల సువాసనలు

ప్రస్తుతం శాండిల్, రోజ్, జాస్మిన్ సువాసనలతో మూడు రకాల అగర్బత్తీలు తయారు చేస్తున్నారు. ఒక్కో బాక్సులో 20 అగర్బత్తీలు ఉండగా వాటిని రూ.20 ధరకు అందిస్తున్నారు. మార్కెట్ ధరతో పోలిస్తే తక్కువ ధరలో లభించడంతో భక్తులు ఆసక్తి చూపుతున్నారు.

### ››› రోజుకు రెండు వేల అగర్బత్తీలు

ప్రస్తుతం ఖైదీలతో రోజుకు సుమారు 100 బాక్సులు, అంటే దాదాపు 2,000 అగర్బత్తీలు తయారు చేస్తున్నారు. భవిష్యత్తులో డిమాండ్ పెరిగితే ఉత్పత్తి పరిమాణాన్ని కూడా పెంచేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

### ››› ఖైదీలకు ఉపాధి పర్యావరణానికి మేలు

ఆలయాల్లో వాడిన పుష్పాలకు ఇలా కొత్త రూపం ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు లభిస్తోంది. అదే సమయంలో ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ వారి పునరావాసానికి దోహదపడుతోంది. భక్తులకు తక్కువ ధరలో నాణ్యమైన ఉత్పత్తి అందుబాటులోకి రావడం ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. భక్తి పరిమళం నింపిన భద్రగిరి పూలు ఇప్పుడు అగర్బత్తీల రూపంలో మరింత మందిని ఆకట్టుకుంటున్నాయి.









# గెలువు మార్పుకు నాంధి పలకాలి

- సమాజ వికాసం కోసం ప్రజా ప్రతినిధులు పని చేయాలి
- సిపిఐ పక్షాన గెలిచిన కార్పొరేటర్లు ,కౌన్సిలర్ల రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రో, కోదండరాం







**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి13: ప్రజా జ్యోతి**

ప్రజాస్వామిక పద్దతుల్లో సాధించిన గెలుపు సమాజ మార్పుకు నాంధి పలకాలని ప్రొ. కోదండరామ్ అన్నారు. రాజ్యాంగానికి లోబడి జవాబుదారీ పాలనను అందిస్తూ ప్రజల హక్కులను రక్షించడంతో పాటు పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు, పాల్వంచ పట్టణంలోని స్థానిక సుగుణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పక్షాన గెలుపొందిన కార్పొరేటర్లు కౌన్సిలర్లు సర్పంచ్లు ఉప సర్పంచ్ల రెండో రోజు రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ప్రజాప్రతినిధులకు ముఖ్యంగా కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులకు రాజకీయ దృక్పదంతో పాటు ప్రత్యేక లక్ష్యం ఉండాలని, కమ్యూనిస్టు ప్రజాప్రతినిధుల పనితీరు ఉద్యమాన్ని నిలబెట్టాలని సూచించారు. ఒకప్పుడు ప్రజాప్రభుత్వాలు ఉండేవి కావని, దేవుని అనుగ్రహం ఉన్న వారు మాత్రమే పాలకులు అవుతారని నమ్మే వారని, కానీ రానురానూ వచ్చిన మార్పుతో దేవునితో సంబంధం లేని మానవతా వాదంతో ఒక వ్యవస్థ రూపు దిద్దుకుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం పనిచేసే విధంగా స్థానిక ప్రభుత్వాలు రూపుదిద్దుకున్నాయని కోదడం రామ్ అన్నారు,. మనల్ని మనమేపరిష్కారం కోసం పనిచేసే విధంగా స్థానిక ప్రభుత్వాలు రూపుదిద్దుకున్నాయని ,మనల్ని మనమే పరిపాలించుకునే విధానంతోపాటు అధికారమార్పిడి కూడా ప్రారంభమైందన్నారు. ఓట్లు వేసే అధికారం రావడం, అన్నింటికీ మించి సర్వజనీన వయోజన ఓటు హక్కుతో మార్పులు ప్రారంభమయ్యాయని అన్నారు, రాజ్యాంగానికి లోబడి పాలన జవాబుదారీతనంతో కూడిందై ఉండాలన్నారు. కీలక నిర్ణయాల్లో ప్రజలకు భాగస్వామ్యం కల్పిచండం ద్వారా ఓ మంచిపాలన అందించొచ్చని ఆయన సూచించారు. ప్రజలను భాగస్వామ్యం చేసే ప్రక్రియలో భాగంగానే కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయయన్నారు. 1992వ సం.లో వచ్చిన 73,74 రాజ్యాంగ సవరణ స్థానిక సంస్థలకు కొత్త అధికారాలను తీసుకొచ్చిందని, నేరుగా నిధులు రావడంతో పాటు ఎన్నికల నిర్వహణ తప్పని సరైందని ఆయన తెలిపారు. గ్రామ పంచాయితీల్లో వ్యత్యాసాలు లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. మార్పు తధ్యమని, 1965వ సం. తర్వాత రైతాంగ ఉధ్యమాల ఫలితంగా ప్రశ్నించే తత్వం ప్రారంభమైందని, ఆదిపత్య దోరణి స్థానే, రాజకీయ వ్యవస్థ రూపుదిద్దు కుందన్నారు. స్థానికంగా ఎన్నికైన వా రు అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించాలని, ప్రధానంగా నిధుల వినియోగంలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రజ ల జీవన ప్రమాణాల్లో మార్పుకు క మ్యూనిస్టు ప్రజాప్రతినిధులు కృషి చే యాలని అటువంటి రాజకీయాలను ప్రోత్సహించాలన్నారు. నిధులు, విధు ల కు చైతన్యం తోడైతే నే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, తద్వారా స్థానిక సంస్థలు బలోపేతం అవుతాయన్నారు.

**★ రాజకీయాలే సమస్యగా మారాయి**

**ప్రొ. హరగోపాల్ :** రాజకీయమంటే సమాజ సమస్యలను అర్థం చేసుకుని వరిష్కరించడమని, కానీ నేడు రాజకీయమే ఒక సమస్యగా మారిందని ప్రొ. హరగోపాల్ అన్నారు ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యత పెరగడం నైతికత లోపించడం తదితర కారణాలతో రాజకీయాలు కలుషితమయ్యాయని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్దతుల్లో అధికారం అంటే సమాజం నుంచి పొందడం అని, అలాంటి అధికారాన్ని సమాజాభివృద్ధికి, ప్రజల జీవన విధానంలో మార్పుకు దోహదపడేలా కృషి జరగాలన్నారు. చైతన్యం ద్వారా మార్పు వస్తుందని, మార్క్స్ చెప్పినట్లుగా సమాజం నిరంతరం మారుతూ ఉంటుందని ఆయన తెలిపారు. మానవసంబంధాల్లో మార్పులు త్వరిత గతిన సంభవిస్తున్నా యని, ఒకరిపై ఒకరికి నమ్మకం లేకపోవడం తో మానవ సంబంధాలు బలహీన పడి ఒక ప్రశ్నగా మారుతు న్నాయ న్నారు. ముందుగా మనిషి పరిపూర్ణ మానవునిగా ఎదగడమే గొప్ప మార్పు అని హరగోపాల్ స్పష్టం చేశారు. మనిషి సృష్టించిన సంపద సృష్టించిన వానికి దక్కడం లేదని, వేర్వేరు వ్యక్తుల వద్ద అది కేంద్రీకృతమవు తోందన్నారు. బలప్రయోగం రాజ్యాంగ లక్షణం అని తెలిపారు. ఈ సమాజం తల్లితండ్రి శిక్షించ లేక పోయినా రాజ్యాంగానికి శిక్షించే అధికారం ఇచ్చిందని ఆయన అన్నారు, నమాజ మార్పు

చైతన్యవంతమైన మనిషితో సమక్రమ మార్గంలో జరుగుతుందని ప్రస్తుతం స్వార్థమే మనిషిని నడుపుతోందని మానవ సంబంధాలు మానవీయంగా మారకపోతే మరింత ప్రమాదమన్నారు. కమ్యూనిస్టు ప్రతినిధుల ద్వారానే సమాజ మార్పు త్వరిత గతిన సాధ్యమవుతుందని అన్నారు, కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులకు అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ గౌరవాన్ని ఇనుమడింప జేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మౌళిక వసతుల కల్పన, ముఖ్యమంగా విద్యా వైద్యం, తాగునీరు తదితర విషయాలకు ప్రాధాన్యతనిచ్చి మన తర్వాత కూడా కమ్యూనిస్టు ప్రజాప్రతినిధుల పాలనే బాగుందనిపించేలా పాలన సాగాలన్నారు.అనంతరం సిపిఐ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ కే నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల విధానంలో వచ్చిన మార్పులు విజయాన్ని దృష్టిలో పెట్టుకుంటే ప్రజాప్రతినిధులుగా గెలుపొందడం గొప్ప విషయమని, సామాన్యుని సైతం గౌరవ ప్రజాప్రతినిధులుగా నిలిపిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు, కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులుగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు భాగాన నిలుస్తూ త్యాగాల చరితనం కొనసాగించాలని నారాయణ అన్నారు, ప్రజాప్రతినిధులకే అర్థం మారిపోతున్న ఈ రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి సిపిఐ ప్రజా ప్రతినిధుల సమస్యల పరిష్కారానికి ముందు వరుసలో నిలబడాలన్నారు, మీ పనితీరు కారణంగా పార్టీ మరింత విస్తరించే విధంగా ఉండాలని, నిధులు విధుల విషయంలో క్రమ శిక్షణాహితంగా వ్యవహరించాలని అన్నారు ,ప్రస్తుతం ప్రపంచాన్ని జయించాల నే విధంగా మోడీ వ్యవహరిస్తున్నారని, పరాయి దేశాల పాలనలో తల దూర్చడమే కాక తాము నిర్ణయించిన వారే పాలకులుగా ఉండాలని మోడీ అజ్ఞాపిస్తున్నాడని అన్నారు దేశ అధ్యక్షుడు అయిన భార్యను బందీ చేశాడని తెలిపారు, అలీన దేశంగా ప్రపంచంలో అతిపెద్ద దేశమైన భారతదేశంలో మోడీ కారణంగా అభాస పాలవుతుందని అన్నారు, దేశ ప్రధానిగా మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు సాగిన పడుతుందన్నారు, అన్నారు విదేశీ విధానం విమర్శల పాలవుతుండగా దేశంలో పాలన మరింతగా ప్రజలను పీడించే విధంగా ఉందన్నారు, కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ ప్రజలపై భారాలను మోపుతున్నారని నారాయణ ఆరోపించారు ఆదా నీలాంటి కార్పొరేట్ శక్తులకు మోడీ సర్కార్ ఊడిగం చేస్తుందన్నారు, పేద ప్రజల సమస్యలను విస్మరిస్తే తగు ఫలితం అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు, రాష్ట్రంలో పేదల నివసిస్తున్న స్థలాలను క్రమబద్ధీకరించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు , రెండు రోజులపాటు జరిగేఈ శిక్షణ తరగతుల ను స్థానిక శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభించగా, సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కే నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు,. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెడవాడ వెంకటేశ్వర్లు, ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, కర్రె బిక్షపతి, ప్రముఖ వైద్యులు సూర్యదేవర రామ్మోహన్ రావు, రిటైర్డ్ ప్రినిస్పల్ సిద్దులు తదితరులు పాల్గొనగా మునిగడప పద్మ, ఉమ, వాసిరెడ్డి మురళీ తదితరులు స్టీరింగ్ కమిటీగా వ్యవహరించారు.

## త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపుకున్న ఫ్రూట్స్ డే సంబరాలు



**పాల్వంచ,మార్చి 13, ప్రజాజ్యోతి:** పాల్వంచ పట్టణంలో గల త్రివేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభాగపు ఫ్రూట్స్ డే సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు తెచ్చిన,సమకూర్చిన ఫలరాజములు ఎంతగానో అబ్బురపరిచాయి. ద్రాక్ష, పుచ్చ,అరటి,సపోటా, నారింజ,బత్తాయి ఇలా ఎన్నో పోషక విలువలు గల పండ్లు వాటి రాజసాన్ని చూపించాయి. ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈ. రామ్మూర్తి,కిడ్స్ ఇంచార్జ్ శ్రీమతి జి.కవిత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఫలములు తినడం వలన కలిగే ఉపయోగాలను తెలియపరిచారు. అనంతరం విద్యార్థుల విచిత్ర వేషధారణ అందరినీ ఎంతగానో ఆకర్షించింది. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి పాఠశాల డైరెక్టర్ శ్రీ జి.వీరేంద్ర చౌదరి, సి. ఆర్. ఓ. కే.మురళీకృష్ణ, విద్యార్థు లకు ప్రత్యేక విషయాలను పంపించగా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీం ఎన్ఎస్ఆర్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచిత పరీక్షా సామగ్రి పంపిణీ



**పాల్వంచ, మార్చి 13, ప్రజాజ్యోతి:** శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి పిలుపు మేరకు టీం ఎన్ఎస్ఆర్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాల్వంచ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తగూడెం, అలాగే పాల్వంచ మరియు సుజాత నగర్ మండలాల పరిధిలో ఉన్న పలు పాఠశాలల విద్యార్థులకు ఈ సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ తుమ్మల అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ మరియు వ్యవస్థాపకుడు ఎన్. సురేష్ రెడ్డి ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు కృషిచేసి బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం రమేష్‌రాథోడ్ మాట్లాడుతూ టీం ఎన్ఎస్ఆర్ ద్వారా కొత్తగూడెం నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొల్లెరిగూడెం, పెనగడప, సింగభూపాలెం, కొమ్ముగూడెం, పాండురంగాపురం మరియు సర్వారాం గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సురేష్‌రెడ్డి పిలుపు మేరకు పరీక్షా సామగ్రి అందించినట్లు క్వాలిటీ కిరణ్, ఎస్‌కే పాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో పాతూరి జీవన్ రెడ్డి, టేకులపల్లి సంతోష్ రెడ్డి, బానోత్ వీరు నాయక్, కేశవ్ గుగులోత్, గుగులోత్ భద్రు, సర్వారాం గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, నాగు, సైదులు, తారసింగ్, మాలోత్ శారద, భూక్యా రమేష్ బాబు, వీరభద్రమ్మ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచే పదవ తరగతి పరీక్షలు

- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో ఎంఈఓలు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్
- పరీక్షా కేంద్రం పరిసరాల్లోకి సెల్ ఫోన్లను అనుమతి లేదు

**చంద్రుగొండ, మార్చి 13, ప్రజా జ్యోతి**నేటి నుంచే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల విద్యా శాఖ అధికారులు సూరయ్య, ఆనంద్ కుమార్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. చంద్రుగొండలో 276 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో 136 మంది చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 140 మంది సెయింట్ జోసెఫ్ పాఠశాల అయ్యన్నపాలెంలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. అన్నపురెడ్డిపల్లిలో మొత్తం 250 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సెల్ ఫోన్ లకు అనుమతి లేదని. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. గురువారం చంద్రుగొండ లోని పరీక్షా కేంద్రాలను స్థానిక ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఎంఈఓ సురయ్యలు పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, ఫ్యాన్లు, వెలుతురు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష జరిగే తరగతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలని డాక్టర్ వెంకట ప్రకాష్‌కు తెలియజేశారు. వీరి వెంట సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణరాయల రమేష్, ఇన్చార్జి హెడ్మాస్టర్ కౌసర్ లు ఉన్నారు.



# గోదావరి పుష్కరాల కోసం ఘాట్లు బలంగా నిర్మించాలి

- పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షలో జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాచలం, మార్చి 13,ప్రజాజ్యోతి :** వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా గోదావరి ఘాట్లను నాణ్యతతో, దీర్ఘకాలం నిలిచేలా నిర్మించాల్సిన అవసరం ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వరదల సమయంలో కూడా దెబ్బతినకుండా ఘాట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. శుక్రవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టలతో కలిసి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ వాజేడు–వెంకటాపురం మధ్య ఉన్న సుబ్బంపేటలో ప్రత్యేక గోదావరి ఘాట్ నిర్మాణం చేపట్టాలని, అలాగే మల్లేపల్లి గ్రామంలో ఘాట్లతో పాటు పురాతన దేవాలయాలను పునరుద్ధరించి అభివృద్ధి చేయాలని కలెక్టర్‌కు సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు ఆ దేవాలయాలను సందర్శించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రస్తుతం ఉన్న ఘాట్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఘాట్లతో పాటు రహదారులను కూడా మరమ్మతులు చేసి అవసరమైన చోట కొత్త రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. సారపాక బ్రిడ్జి సమీపంలో గోదావరి ఘాట్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని చెప్పారు. అలాగే పుష్కరాల సందర్భంగా శానిటేషన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, భద్రాచలం పట్టణానికి వచ్చే అన్ని మార్గాల్లో విద్యుత్ దీపాలతో అలంకరణ చేపడతామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కరకట్ట ఎత్తును పెంచే పనులు కూడా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం గోదావరి కరకట్ట సమీపంలోని డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి సుందరయ్య నగర్, ముదిరాజ్ బజార్ ప్రాంతాల ప్రజల అభ్యర్థన మేరకు అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైనా చెత్త వేస్తే జరిమానా విధించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. తరువాత శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం జరిగే మిథిలా స్టేడియాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులు, వీఐపీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్, ఆర్అండ్‌బీ ఈఈ నాగేశ్వరరావు, సీపీఓ సంజీవరావు, ఏఈ వెంకటేశ్వర్లు, డీఈ రవీందర్, తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చర్ల ఆయిల్ బంక్ ఏరియా లో చోరీ



**చర్ల, మార్చ్ 13:(ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో గురువారం ఆయిల్ బంక్ ఏరియా లో చోరీ జరిగింది. ఆయిల్ బంక్ ఏరియాలో గురజాల రాజశేఖర్ హోటల్ నడుపూతూ జీవనం సాగిస్తున్నాడు .ఎప్పటిలాగే ఉదయం హోటల్ తీసేందుకు ఇంటి తలుపులు తీయగా బీరువా బద్దలు కొట్టి బట్టలు పడేసి ఉన్నాయి. ఈ సందర్భగా శేఖర్ మాట్లాడుతూ తమ ఇంట్లో దొంగతనం జరిగింది అని మూడు బంగారు ఉంగరాలు ,పది తులాల వెండి పట్టీలు పోయాయి అని వాటి విలువ లక్షన్నర ఉంటుందని అన్నారు .ఈ విషయాన్నీ పోలీస్ అధికారులు తెలియచేయగా ఘటనా స్థలానికి సి రాజు వర్మ వచ్చి క్షుణ్ణంగా పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు .

## శ్రీరామనవమి వేడుకల ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 13, ప్రజాజ్యోతి :** భద్రాచలంలో ఈ నెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న శ్రీసీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగమైన శ్రీరామనవమి, స్వామివారి పట్టాభిషేక మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలు, కరపత్రాలు మరియు వాల్‌పోస్టర్లను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భద్రాచలం దేవస్థానం వేద పండితులు మంత్రికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, ఆహ్వాన కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, భద్రాద్రి దేవస్థానం ఈవో కె. దామోదర్‌రావు, ఏఈవో భవానీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకు ప్రతీక రంజాన్

- ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే





**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి:** కుల మతాలకు ప్రతీక రంజాన్ పండుగ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాసాలు ఉండే ముస్లింలకు స్థానిక జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మిస్టర్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరీ సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ముస్లింలు సంతోషంగా రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ భానోత్ రాంబాబు, వైస్ చైర్మన్ పెండేల రాజు, మాజీ మున్సిపల్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, కౌన్సిలర్లు సైదు మియా, యండి జాఫర్, గొపగాని రాజు, రేఖ స్వరూప రవి శంకర్, అజ్మీర వంశీ, గందె పద్మ సదానందం, మాజీ వార్డు కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ముస్లిం కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలస గుత్తికోయ గ్రామాల్లో సోలార్ దీపాలు, ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం



**మణుగూరు క్రైమ్, మార్చి 13:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వలస గుత్తికోయ గ్రామాల అభివృద్ధి కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల వలస గుత్తికోయ గ్రామాలైన నీలాద్రిపేటగండి, అశ్వాపురంపాడు గ్రామాల్లో శుక్రవారం కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంతో పాటు సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ రోహిత్ రాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నీలాద్రిపేటగండి గ్రామంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి సుమారు 70 కుటుంబాలకు చెందిన 300 మంది ఆదివాసీ ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వలస గుత్తికోయ గ్రామాల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక సౌకర్యాలు అందేలా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆదివాసీలకు మెరుగైన జీవన విధానం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గ్రామ ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అనంతరం కార్యక్రమంలో మహిళలకు చీరలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. యువతకు టీ–షర్ట్లు, వాలీబాల్ కిట్లు అందజేశారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్స్‌తో పాటు సోలార్ స్టడీ ల్యాంప్స్‌ను పంపిణీ చేశారు. గ్రామాల్లో సేవలందించిన వైద్య బృందానికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామాల్లో సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేయడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) నరేందర్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు సురేష్, పీవీఎన్ రావుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మంత్రిని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్



**ఇల్లందు, మార్చి 13, ప్రజాజ్యోతి:** ఇల్లందు నియోజకవర్గంలోని కామేపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు శుక్రవారం వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కొత్తలింగాల గ్రామంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ని కలవగా ఆయన చైర్పర్సన్ ను శాలువాతో సన్మానించారు. ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని, ప్రతి వార్డులో పర్యటిస్తూ సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని మంత్రి సూచించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- ఎంఈఓ ఆనంద్ కుమార్
- రెండు కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు పూర్తి సదుపాయాలు



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 13,ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాల్లో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ ఆనంద్ కుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, బెంచీలు తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్, ఒక సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించగా, రెండు కేంద్రాల్లో కలిపి 15 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండలం నుండి మొత్తం 287 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అన్నపురెడ్డిపల్లిలో 133 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో 117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రగుంటకు చెందిన 37 మంది విద్యార్థులు చంద్రుగొండలో పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహిస్తామని ఎంఈఓ ఆనంద్ కుమార్ తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలి...

- కార్యాచరణ వాల్ పోస్టర్ ను విడుదల చేసిన ఏఐటియుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి, మార్చి 13 – ప్రజాజ్యోతి:** సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందినందున గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నిచ్చిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో జరిగిన వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు గడిచినా యాజమాన్యం కొన్ని సమస్యల ను స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించి ఇంత వరకు వాటిపై అమలు కోసం యాజమాన్యం సర్క్యులర్ లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మారుపేర్లు విజిలెన్స్ కేసుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ సమస్య, డిస్మిస్ కార్మికుల కు ఒక అవకాశం కల్పించాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని కనుక భవిష్యత్తు కార్యాచరణ వాల్ పోస్టర్లు విడుదల చేసింది, ఏఐటియుసి ఈ నెల 17 నుండి 30 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను, ఏప్రిల్ లో జరగబోయే సమ్మె విజయవంతం చెయ్యాలని పిలుపు నివ్వడం జరిగిందని, కావున జరగబోయే ఆందోళన కార్యక్రమంలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని సింగరేణి మనుగడను కాపాడాలని కోరారు, ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, ఏఐటియుసి నాయకులు మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ,బండారి మల్లయ్య,మండల రాజేశ్వరరావు, నరేష్, నితిన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు బందన్ సంస్థ తోడ్పాటు అభినందనీయం

- భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు




**భద్రాచలం, మార్చి 13,ప్రజాజ్యోతి :** నిరుపేద మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలదొక్కుకునేలా సహాయం చేస్తున్న ఐటీసీ బందన్ సంస్థ సేవలు అభినందనీయమని భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐటీసీ బందన్ సంస్థ ఆధ్వర్యంలో చిరు వ్యాపారాలు చేసుకునే ఒంటరి మహిళలకు తోపుడుబండ్లు మరియు వారు విక్రయించే సరుకులను ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద మహిళలకు అండగా నిలుస్తూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న ఐటీసీ బందన్ సంస్థ సేవలు ప్రశంసనీయమన్నారు. ఒంటరి మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగడానికి సంస్థ చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఐకేపీ ఏపీఎం త్రిగుణ, ఐటీసీ ఉన్నతాధికారి చెంగల్‌రావు మాట్లాడుతూ 2015 నుంచి భద్రాచలం మండలం పరిసర గ్రామాల్లో సుమారు 3000 మంది నిరుపేద, ఒంటరి, వితంతు మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు సహాయం చేస్తున్నామని తెలిపారు. ప్రతి వారం లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారు చేస్తున్న వ్యాపారాలను పరిశీలిస్తూ కుట్టు యంత్రాలు, కిరాణా షాపులు, కూరగాయల వ్యాపారం, ఫ్యాన్సీ దుకాణాలు వంటి వృత్తుల్లో వారికి ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఒక్కో లబ్ధిదారుకు రూ.13,000 చొప్పున రుణ సౌకర్యం కల్పించి వారు స్వతహాగా నిలబడేలా సహకరిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్కే ప్రోగ్రామ్ మేనేజర్ జైప్రకాశ్, గీత ప్రవళిక, బందన్ సంస్థ ప్రతినిధులు ఉత్తమ్ మార్గిట్, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రైతుల సమస్యల పైన వినతి పత్రం అందచేశారు.

### చింతలపూడి శ్రావణి

- మొక్కజొన్న పంట సేకరణ కేంద్రం ఏర్పాటు చేయాలి.చింతలపూడి శ్రావణి
- భూసార పరీక్షలు నిర్వహించి గ్రామాల్లో రైతు సదస్సులు నిర్వహించాలి.
- రైతులకు,హామలీలకు చలువ పందిళ్ళు, చల్లని మంచి నీరు వసతి కల్పించాలి.



**సుజాతనగర్ ప్రజాజ్యోతి మార్చి 13:** సుజాతనగర్ మండల వ్యవసాయ అధికారిని నర్మద ని రైతు వేదిక లో మర్యాద పూర్వకంగా కలిసిన 21 వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి .ఈ సందర్భంగా సుజాతనగర్ మండలంలోని రైతుల సమస్యల పైన వినతి పత్రం అందచేశారు. అందులో భాగంగా మండలంలోని రైతుల వ్యవసాయ భూములను పరిశీలించి భూసార పరీక్షలు నిర్వహించి గ్రామాల్లో రైతు సదస్సులు నిర్వహించాలని కోరారు. మండలంలో మొక్కజొన్న సేద్యం పెరిగినందున మండల కేంద్రంలో మొక్కజొన్న పంట సేకరణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు, రబీ వరి పంట కొనుగోలు కేంద్రంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు,హామలీలకు చలువ పందిళ్ళు, చల్లని మంచి నీరు వసతి కల్పించాలని కోరారు.వ్యవసాయ యంత్ర పనిముట్లు సబ్సిడీ పైన రైతులకు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.. అలాగే అనేక రైతు సమస్యల పైన వినతి పత్రం సమర్పించారు. అందుకు స్పందించిన అధికారి సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శరత్ , ప్రనూష , నరసింహారావు , వ్యవసాయ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లగోపు పుల్లయ్య, చింతలపూడి సాయి కుమార్ మరియు మండల రైతులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు

- క్షేత్రస్థాయిలో పరిశీలన


"రామయ్యా... ఇదేనా నీ పుణ్యక్షేత్రం?"

"రామయ్యా... ఇదేనా నీ పుణ్యక్షేత్రం?"

భద్రాచలంలో చెత్త దహనం – పొగతో భక్తులకు స్వాగతం

- కొట్టతో నిర్మించిన డంపింగ్ యార్డ్ వాడ కంలో లేదు
- జనావాసాల మధ్య చెత్తకు నిప్పంటిస్తున్న నిర్వాహకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మార్చి 12,ప్రజాజ్యోతి

ప్రజాజ్యోతి ఎఫెక్ట్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాప్రతినిధి , మార్చి 13,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో చెత్త దహనం వల్ల పెరుగుతున్న వాయు కాలుష్యంపై ప్రజాజ్యోతిలో "రామయ్యా...ఇదేనా నీ పుణ్యక్షేత్రం?" అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం కొత్తగూడెం నుంచి వచ్చిన కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కూనవరం రోడ్డులోని సీఆర్‌పీఎఫ్ క్యాంపు వెనుక కరకట్ట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ప్రాంతంలో చెత్త చెదారం, వ్యర్థాలను కాల్చడం వల్ల పొగ పట్టణంలోకి చేరి శాంతినగర్, సుభాష్‌నగర్, కూనవరం రోడ్డు, ఐటీసీ కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు అధికారులకు వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీ అధికారులతో సమావేశమై చెత్తను బహిరంగంగా కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఫిర్యాదుల నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# దేవగిరి నగరంలోని రాక్షస గుహలను పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజ్



**పినపాక,మార్చి 13(ప్రజాజ్యోతి):** పినపాక మండలం పాండురంగాపురం గ్రామపంచాయతీ పరిధిలోని దేవగిరి నగరంలో ఉన్న ప్రాచీన రాక్షస గుహలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శుక్రవారం పరిశీలించారు. ప్రాంతీయంగా ప్రత్యేకత కలిగిన ఈ గుహలను ప్రత్యక్షంగా సందర్శించిన ఎస్పీ, అక్కడి పరిస్థితులు, భద్రతా అంశాలను అధికారులతో కలిసి సమీక్షించారు.గుహల చుట్టుపక్కల ఉన్న అడవి ప్రాంతం, అక్కడికి వెళ్లే మార్గాలు, వంటి విషయాలపై వివరాలు తెలుసుకున్నారు. గుహల ప్రాంతంలో అనవసరంగా ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేవగిరి ప్రాంతంలోని రాక్షస గుహలు చారిత్రకంగా, సహజసిద్ధంగా ప్రత్యేకత కలిగిన ప్రదేశమని తెలిపారు. ఈ ప్రాంతాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గుహల వద్ద పరిశుభ్రతను కాపాడాలని, ప్రకృతికి హాని కలిగించే చర్యలు చేయవద్దని ప్రజలకు సూచించారు.అలాగే స్థానిక యువత, గ్రామస్థులు ఈ ప్రాంతాన్ని సంరక్షించడంలో సహకరించాలని కోరారు. అవసరమైతే పర్యాటకులు, సందర్శకుల భద్రత కోసం పోలీసు శాఖ తరఫున తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్,స్థానిక పోలీసులు, సింగిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ కిషోర్,అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మార్చి 16న స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్



**పాల్వంచ రూరల్, మార్చి 13, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం క్రీడా పాఠశాల కిన్నెరసాని లో 5వ తరగతి (40 సీట్లు) ప్రవేశాలకు మార్చి 16 మరియు 17 తేదీలలో భద్రాది కొత్తగూడెం జిల్లాలో 4వ తరగతి చదువుతున్న బాలబాలికలకు సెలక్షన్స్ ఉంటాయని ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు తెలిపారు.శుక్రవారం స్థానిక క్రీడా పాఠశాల కిన్నెరసానిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. మార్చి 16వ తేదీ బాలురకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు మరియు బాలికలకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కాచనపల్లి నందు ఫిజికల్ ఫిట్నెస్ బ్యాటరీ టెస్ట్ ద్వారా ఎంపికలు ఉంటాయని తెలిపారు.కిన్నెరసాని లో బ్యాక్లాగ్ సీట్లు 9వ తరగతి 1సీటు, 8వ తరగతి 4 సీట్లు,5వ తరగతి 7సీట్లు ఉన్నవి మరియు స్పోర్ట్స్ స్కూల్ కాచనపల్లిలో 6వ తరగతి 3 సీట్లు, 7వ తరగతి 7 సీట్లు 9వ తరగతి 2 సీట్లు కలవు అని అన్నారు.ఈ అవకాశాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 4వ తరగతి చదువుతున్న గిరిజన బాల బాలికలు సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ సమావేశంలో ఎం..చందు మరియు ఫిజికల్ డైరెక్టర్ ఎస్ బాలసుబ్రమణ్యం, వార్డెన్ పి.వెంకటేశ్వర్లు, స్టాఫ్ సెక్రటరీ ఎస్.బాలు, ఇంగ్లీష్ బాలు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్







**కొత్తగూడెం కలెక్టరేట్: మార్చి 13:** ప్రజాజ్యోతి పాల్వంచ పట్టణంలోని బోలోరిగూడెం ప్రాంతంలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం, వసతి పరిస్థితులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, అక్కడ నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నిత్యావసర సరుకులు, కూరగాయలు తదితర ఆహార పదార్థాల నిల్వలను పరిశీలించారు. సరుకుల నాణ్యత, నిల్వ విధానం, స్టాక్ రిజిస్టర్ వివరాలను పరిశీలించి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అదేవిధంగా వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, వంటశాల నిర్వహణ, పరిశుభ్రత పరిస్థితులను కూడా పరిశీలించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన, పోషకాహారం పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన వసతి, పోషకాహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వసతి గృహాల నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో తాసిల్దార్ ధారా ప్రసాద్,సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

- **పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం**
- **మండల విద్యాశాఖాధికారి పి .వి .రమణ**



**చర్ల, మార్చ్ 13:(ప్రజా జ్యోతి ):** చర్ల మండల పరిధిలో శనివారం నుండి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసి నట్లు మండల విద్యాశాఖాధికారి పి .వి .రమణ తెలిపారు .మండలంలో మొత్తం 311 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 228 , సత్యనారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 83 మంది వ్రాయనున్నారు అని ఇద్దరు చీఫ్ సూపర్నిడెంట్స్ ,ఇద్దరు డిపార్ట్మెంట్స్ ఆఫీసర్స్ ,3 కస్టోడియన్స్ తో పాటు 19 మంది ఇన్విజిలేటర్స్ ని పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ నియమించిందని అన్నారు.పరీక్ష కేంద్రాలలో త్రాగు నీటితో పాటు ,ఆరోగ్య కార్యకర్తలను నియమించి అన్నీ వసతులు కల్పించినట్లు తెలిపారు .సి సి కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరగనున్నాయి అని ప్రశాంత వాతావరణం లో పరీక్షలు జరిగేందుకు పోలీస్ వారి సహకారం తీసుకొంటున్నామని ,పరీక్ష కేంద్రాల వద్ద ఇతర వ్యక్తులు సంచరించ రాదనీ ,పరీక్షా సమయం లో జీరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని సూచించారు .

# రూ.50లక్షల సీఎస్ఆర్ నిధులతో సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**బూర్గంపహాడ్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలో ఐటీసీ పీఎస్పీడీ సీఎస్ఆర్ నిధులు రూ.50లక్షలతో నాలుగు సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొబ్బరికాయ కొట్టి శుక్రవారం ప్రారంభించారు. ఐటీసీ సీఎస్ఆర్ నిధులతో ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా విద్య, వైద్యరంగాల అభివృద్ధికి నిధులు ఖర్చుచేస్తుందని అందులో భాగంగా గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాలకు నిధులుమంజూరు చేయడం అభినందనీయమన్నారు. తొలుత గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఆ తర్వాత అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండల పర్యటనలో భాగంగా సందెళ్ల రామాపురంలో సమ్మక్క, సారలమ్మ జాతరలో పాల్గొని అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్రావు, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి,లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, బాదం రమేష్రెడ్డి, నాగిరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, భజన సతీష్, ప్రసాద్, గుండె వెంకన్న, ఇంగువ రమేష్, మారం వెంకటేశ్వరరెడ్డి, ఎడమకంటి సుధాకర్ రెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి, నిమ్మల హరీష్, దునుకు రాము, కందుల రాము, నరేష్, బాలకృష్ణ, కాటం వెంకట్రామిరెడ్డి, గాదె వెంకటేశ్వరరెడ్డి, ఎడమకంటి రోశిరెడ్డి, శేషిరెడ్డి, ఆవుల నాగిరెడ్డి, పాలెం లక్ష్మి రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ శిక్షణా తరగతులు



**చర్ల, మార్చ్ 13:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం సత్యనారాయణపురం రైతు వేదికలో జరిగిన ఆత్మ కమిటీ శిక్షణా తరగతులలో ఆత్మ కమిటీ చైర్మన్ ఇందుల గోపాల బుచ్చిబాబు మాట్లాడుతూ మిరపపై నల్లి ఈ కాలంలో వచ్చే కొత్త తెగులు కాదని పురాతన కాలం నుంచి కూడా మిరపను సేద్యం చేస్తూ వచ్చారని ఆ కాలంలో మిరప నాటిన 15 రోజుల నుంచి గంధకము మొక్కపై తెల్లవారుజామున మంచు ఉన్న సమయంలో ఊటలలో కట్టుకొని చెట్లపై పిచికారి చేసే వారిని ఆ రోజుల్లో గంధకం గమాక్షన్ కలిపి ప్రతి మొక్కకు తెల్లగా వచ్చేటట్లు చల్లేవారని ప్రతి నెలలో రెండు దఫాలుగా గంధకాన్ని చెట్లపై జల్లేవారని ఆ చెట్లు పెద్దవయిన తర్వాత డస్టర్ల ద్వారా గంధకం గమక్సన్ కొట్టే వారమని తద్వారా కీటకాలుగా గమక్సన్ ద్వారా నల్లి పురుగు ఆకు ముడత పురుగు ఇప్పటి పరిభాషలో నల్లి చెట్టు దరిదాపుల్లో ఉండేవి కావని ఇప్పటి రైతులు కూడా తప్పకుండా మందు పిచికారి చేసే సమయంలో రైతు తోట దగ్గర నిలబడి ప్రతి రెండు లైనులకు చెట్లు తడిచే విధంగా పిచికారి చేయాలని దరిదాపుగా 80 నుంచి 100 లీ. వరకు ఎకరాకి పిచికారి చేయాలని ప్రతి వారమునకు ఒకసారి చెట్టు తడిచేలా మందు పిచికారి చేసి తదుపరి గంధకమును జల్లి నల్లి నివారించవచ్చని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ లావణ్య ,సత్యనారాయణపురం ఏ ఈవో రామకృష్ణ, ఐటీసీ నుంచి షణ్ముఖరావు , ఇందుకూరి సత్యనారాయణ రాజు ,రైతులు తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

- **టి డబ్ల్యూ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్ రావు**
- **క్రీడలతోపాటు చదువులోను ప్రతిభ చూపాలి**

**పాల్వంచ, మార్చి 13, ప్రజాజ్యోతి:** కిన్నెరసాని క్రీడా పాఠశాలలో చదువుతున్న క్రీడా విద్యార్థులు మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న సందర్భంగా జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, ఏఎస్ఓ వెంకటనారాయణ విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి క్రీడలతో పాటు విద్యలో కూడా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.ట్రైబల్ వెల్ఫేర్ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ పరీక్షలకు భయపడకుండా ధైర్యంగా రాయాలని అన్నారు. విద్యార్థులు 100% ఫలితాలు సాధించి గురువులకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్ .చందు, ఫిజికల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం, స్టాఫ్ సెక్రటరీ ఎస్ బాలు, వార్డెన్ పి .వెంకటేశ్వర్లు, ఆంగ్ల ఉపాధ్యాయుడు బాలునాయక్ వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.